


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి



మంగళవారం 3 మార్చి 2026 6 పేజీలు


### ప్రజల దృష్టిని దారి మళ్లించేందుకే

# కేసీఆర్ కుటుంబంపై విచారణ డ్రామా

- రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్య ఉత్పన్నమైతే రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి
- మోడీ ప్రభుత్వం నాలుగు కోట్ల ఇల్లు కట్టిస్తే
- రేవంత్ ప్రభుత్వం బుల్డోజర్లతో పేదల ఇండ్లు కూల్చుతుంది
- వాటితో సంబంధం లేని అమాయకులకు బాన్సువాడలో పోలీసులు కేసులో ఇరికించారు
- బాన్సువాడ బాధితులకు అండగా ఉంటా
- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్



**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**

ప్రజల దృష్టిని దారి మళ్లించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్ పై కేసుల డ్రామా ఆడితోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సోమవారం కామారెడ్డి జిల్లా కేంద్రం లోని బిజెపి రాష్ట్ర ముఖ్య ప్రబంధ కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన అనంతరం బిజెపి జిల్లా కార్యాల యంలో బాన్సువాడ బాధితుల కుటుంబాలను పరామర్శించి నా అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆర్ఎస్ ఎస్బాన్సువాడలో ఇటీవల జరిగిన సంఘటనలో అక్రమంగా కేసులకు గురై జైలు పాలైన (మిగతా 2లో)



### వసంత ఋతువుకు స్వాగతం

# హోలీ పండుగ ఆనందోత్సవం

**సూర్య మోపాల్**



వసంత కాలం ఆరంభమయ్యే సమయం, వాతావరణం చలి నుంచి ఎండలకు మారే ఈ కాలంలో అనారోగ్యలు వచ్చే అవకాశముంది వాటినుంచి ఉపశయణం పొందెందుకు వచ్చిందే వసంతాఖేలి. హోలీ పండుగ రంగుల పండుగ అని కూడ అంటారు. ఎంతో ఆనందంగా జరుపుకునే ముఖ్య మైన హిందూ పండుగలలో ఒక్కటి. పాల్గుణ మాసం పౌర్ణమి రోజు జరుపుకుంటారు. హోలీ పండుగకు ప్రధాన కారణం ప్రహ్లాదుడు, హిరణ్య కశిపుడు, హోలిక కథ. పౌర్ణమి రాత్రి కట్టెలు వేసి అగ్ని వెలిగిస్తారు. ఇది చెడు ఆలోచనలు, అహంకారం నశించాడాన్ని సూసిస్తుంది. మరుసటి రోజు రంగులు చల్లుకుంటారు. అందరు బేదాభిప్రాయాలు మరిచి స్నేహం, ఆనందాన్ని పంచుకుంటారు. హోలీ వసంత కాలం ప్రారంబాన్ని సూసిస్తుంది. పకృతి కొత్త ఉత్సవంతో కళకళలడే (మిగతా 2లో)



### శాసనసభ సభాపతి పదవికి వన్నె తెచ్చిన

# మహనీయుడు దుద్దిళ్ల శ్రీపాదరావు

- శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

దివంగత శాసనసభ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా జిల్లా యువజన ఒ క్రీడా శాఖ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ లో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం మాట్లాడు తూ, శాసనసభ సభాపతి పదవికి వన్నె తెచ్చిన మహనీయుడు దుద్దిళ్ల శ్రీపాద రావు అని అభివర్ణించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ (మిగతా 2లో)



# ప్రజావాణికి అధికారులందరూ హాజరు కావాలి



- కలెక్టర్ ఇలా త్రిపాఠి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు తప్పక హాజరు కావాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు. సోమవారం ఐ.డీ.ఓ.సీ కాన్ఫరెన్స్ హాల్‌లో (మిగతా 2లో)

### హిందూ పండగలలో అత్యంత విశిష్టమైన పండగ

# హోలీ పండగ

- చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ సంతోషంగా నిర్వహించే ఒకే ఒక్క పండగ ఈ పండగ...
- కామ దహన కార్యక్రమంలో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ..

2లో

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



# ప్రజల దృష్టిని దారి మళ్లించేందుకే కేసీఆర్ కుటుంబంపై విచారణ డ్రామా

**(మొదటి పేజీ తరువాయి)**

అమాయకుల కుటుంబ సభ్యులను లకేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, బిజెపి జాతీయ ప్రధానకార్యదర్శి బండి సంజయ్ కుమార్ కామారెడ్డిలో స్వయంగా కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాల పరిస్థితిని తెలుసుకుని, వారికి ధైర్యం చెప్పారు. "మీకు మేము ఉన్నాం... ఎలాంటి భయభ్రాంతులకు గురి కాకుండా ధైర్యంగా ఉండాలి" అంటూ కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్నిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దనే హోం మంత్రి, విద్యామంత్రి శాఖలు ఉన్నాయని ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్న ముఖ్యమంత్రి ఎందుకు స్పందించడం లేదు అర్థం కావడం లేదన్నారు. అధికారులు చెప్పడం లేదా లేక ముఖ్యమంత్రి తనకేమి కాదు అనే అహంకారంతో వ్యవహరిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. బుల్డోజర్లు తెచ్చి అమాయకులైన పేద ప్రజలందరు కూల్చుతున్నారన్నారు. బఫర్ జోన్, ఎఫ్ టీఎల్ పేరుతో ఇకపై పేదల ఇండ్లు మీరు కూలిస్తే...అదే ప్రాంతంలోని పెద్దల ఇండ్లను బుల్డోజర్లతో కూల్చి వేస్తాంశాంతి భద్రతల సమస్య ఉత్పన్నమైతే కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలి. "మీరు బఫర్ జోన్లు, ఎఫ్ టీఎల్ పేరుతో ఇకపై పేదల ఇండ్లను కూల్చాలనుకుంటే... అదే ప్లేస్ లో కట్టిన పెద్దల ఇండ్లను, కాంగ్రెస్ నేతల ఇండ్లను కూల్చేసేందుకు బీజేపీ కార్యకర్తలు బుల్డోజర్లతో వస్తారు. తాడోపేడో తేల్చుకుంటారు. ఒకవేళ శాంతిభద్రతల సమస్య ఉత్పన్నమైతే అందుకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి" అంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రస్థాయిలో హెచ్చరించారు.



"పరీక్షలున్నాయనే సాకుతో చెరువును ఆక్రమించి ఒవైసీ కుటుంబం నిర్మించిన ఫాతిమా కాలేజీని టచ్ కూడా చేయని కాంగ్రెస్ ప్రభుత్వం... ఖమ్మంలో ఇండ్లను నిర్మించుకుని బతుకుతున్న కుటుంబాల్లో టెన్త్, ఇంటర్ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులు బతిమిలాడినా వినకుండా వాటిని ఎందుకు కూల్చివేశారు? ఫాతిమా కాలేజీకి ఒక న్యాయం? పేదలకు మరో న్యాయమా?" అని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా హిందువులపై, హిందూ దేవాలయాలపై కాంగ్రెస్ ప్రభుత్వం దాడులు చేయిస్తూ అరాచకాలకు పాల్పడుతోందన్నారు. ఒవైసీ కళ్లల్లో ఆనందం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకాలు చేస్తోందన్నారు. "హిందువులారా...ఇంకెన్నాళ్లు కాంగ్రెస్ అరాచకాలను భరిద్దాం? ఇంకెన్నాళ్లు బిచ్చపు బతుకులు బతుకుదాం. రాజకీయాలను, పార్టీలను పక్కనపెట్టి కాషాయ జెండా పట్టి ఏకమై కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలకు గుణపాఠం చెప్పేందుకు సిద్ధం కండి" అని పిలుపునిచ్చారు. తాను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అయినప్పటికీ ఒక హిందువుగా మాట్లాడుతున్నానని చెప్పారు. రాష్ట్ర ప్రజలంతా ఎన్నికల్లో ఇచ్చిన హామీల గురించి మాట్లాడుతుంటే... ఆ హామీలను గాలికొదిలేసి ఏఐసీసీ పెద్దలకు మూటలు అప్పగించడంపైనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ద్రుష్టి పెట్టింది. ప్రజల ద్రుష్టిని దారి మళ్లించేందుకు కేసీఆర్ కుటుంబంపై విచారణ, పేదల ఇండ్ల కూల్చివేత పేరుతో డ్రామాలాడుతున్నారు. 6 గ్యారంటీలపై బీజేపీ నిలదీస్తుంటే... కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పై దాడులు పేరుతో భయభ్రాంతులకు గురి చేయాలనుకుంటోంది. బీజేపీ కార్యకర్తల ఓపికను చేతగాని తనంగా భావిస్తే కాంగ్రెస్ కే నష్టం. కామారెడ్డిలో బీజేపీ కార్యకర్తలు ఏ విధంగా గుణపాఠం చెప్పారో రాష్ట్ర ప్రభుత్వానికి అంతకు మించి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నాం. కేంద్రంతోపాటు 20 రాష్ట్రాల్లో మేం అధికారంలో ఉన్నాం. మేం తలుచుకుంటే కాంగ్రెస్ నేతలు ఇండ్ల నుండి బయటకు కూడా రాలేరనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. కాంగ్రెస్ అరాచకాలను ఎదుర్కొని ఎందాకైనా పోరాడేందుకు బీజేపీ నేతలు సిద్ధంగా ఉన్నారు. అమెరికాతో ట్రేడ్ డీల్ చేసుకుంటే ఏ దేశంతో యుద్ధం భారత్ కు యుద్ధం వస్తుందో రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలి. పిచ్చి కూతలు కూస్తున్న రాహుల్ గాంధీ.... కాంగ్రెస్ తోనే ప్రజలు యుద్ధం చేస్తున్న విషయాన్ని మర్చిపోయారు. ప్రజలు కాంగ్రెస్ ను దేశవ్యాప్తంగా బొంద పెట్టారు. మూడు రాష్ట్రాలకే పరిమితం చేశారనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. కరీంనగర్ లోనూ కాంగ్రెస్ ను ఖతం చేసి మేయర్ సీటును బీజేపీ కైవసం చేసుకుందని తెలుసుకుని మాట్లాడాలన్నారు. ఈ సమావేశంలో బిజెపి బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎండల లక్ష్మీనారాయణ, బిజెపి రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి, నిజాంబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు దినేష్ కులచారి, కామారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు నీలం చిన్న రాజులు, జిల్లాలోని బాన్సువాడ, ఎల్లారెడ్డి, కామారెడ్డి నియోజకవర్గాల బిజెపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# హిందూ పండగలలో అత్యంత విశిష్టమైన పండగ హోలీ పండగ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

హిందూ పండగలు ఎన్ని ఉన్నప్పటికీ దేని విశిష్టత దానికే ఉంటుందని అందులో ముఖ్యంగా హోలీ పండగ కు ప్రత్యేక స్థానం ఉందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. ఆదివారం రాత్రి నిజామాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కామ దహన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కామదేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించి నగర ప్రజలు సుఖ సంతోషాలతో మరియు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఆయన కోరారు. మంగళవారం రోజున చంద్రగ్రహణం ఉండటం వల్ల కామ దహన కార్యక్రమాన్ని ప్రజలు సోమవారం రోజునే నిర్వహించుకుంటున్నారని కానీ పట్టణ ఆర్యవైశ్య సంఘం వారు ఒక రోజు ముందుగానే నిర్వహిస్తారని ఆయన తెలిపారు. హోలీ పండగకు ప్రత్యేక స్థానం ఉందని, చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు కలిసిమెలిసి ఐక్యంగా ఈ పండగను ఘనంగా జరుపుకుంటారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్నారులకు హోలీ పండగ అంటే ఎంతో ఇష్టమని ఆయన అన్నారు. రంగులు ఆడేటప్పుడు చిన్నారులు జాగ్రత్త వహించాలని వారి తల్లిదండ్రులు దగ్గరుండి పిల్లలను గమనించాలని కోరారు. ఈ హోలీ పండగను ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఆనందోత్సవాల మధ్య జరుపుకుంటారని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా నిజామాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం వారు ప్రతీ సంవత్సరం కామ దహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తూ ఉంటారని ఇందులో తాను కూడా హాజరవుతానని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇందూరు ప్రజలకు హోలీ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజి మున్సిపల్ చైర్ పర్సన్ ముక్కా దేవేందర్ గుప్తా , పాల్దే లక్ష్మీకాంతం , ఆర్య వైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు ధన్ పాల్ శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి ఇల్లెందుల ప్రభాకర్ కమిటీ సభ్యులు, మహిళా సంఘం కమిటీ సభ్యులు, గల్లీ సంఘాల అధ్యక, కార్యదర్శులు పట్టణ ఆర్యవైశ్య సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# వసంత ఋతువుకు స్వాగతం... హోలీ పండుగ ఆనందోత్సవం.

**(మొదటి పేజీ తరువాయి)**

సమయం. కులం మతం ధనిక, పేద తేడాలు లేకుండా అందరు కలిసి జరుపుకునే పండుగ. ప్రేమ, ఆనందం, ఐక్యత, క్షమా భావం పెంపొందించు కోవాలి. మనసులోని చెడు భావాలను దహనం చేసి కొత్త జీవితం ప్రారంభించాలి. పూజకు కావలసిన సామాగ్రి. కట్టెలు, ఎండిన చెట్ల కొమ్మలు, గోమయం, పసుపు, కుంకుమ, అక్షింతలు, కొబ్బరికాయ, బెల్లం పల్లీలు, శనగలు, పూలు, దీపం.

**- పూజ చేసే విధానం.**

ఖాళీ ప్రదేశంలో స్థలం సిద్ధం చేసి కట్టెలను గుట్టలుగా పేర్చాలి. పసుపు కుంకుమ కట్టెలపై తిలకం పెట్టాలి అక్షింతలు, పూలు సమర్పించాలి. కుటుంబ సభ్యులు అగ్ని చుట్టూ 3 లేదా 5సార్లు ప్రదక్షిణలు చేయాలి. ఆరోగ్యం, ఐశ్వర్యం కోసం ప్రార్థించాలి. కొబ్బరి కాయను అగ్నిలో వేయాలి. మనసులో చెడు లక్షణాలు దహనం కావాలి. మంచి గుణాలు పెరగాలి అని ప్రార్థించాలి. ఉదయం స్నానం చేసి దేవుడికి పూజ చేయాలి. కుటుంభ సభ్యులు, స్నేహితులతో రంగులు ఆడాలి. పెద్దల ఆశీర్వాదం తీసుకోవాలి. చెడు



శక్తులు తొలగుతాయి, కుటుంబ ఐక్యత పెరుగుతుంది ఆరోగ్యం, ఆనందం కలుగుతాయి.

# శాసనసభ సభాపతి పదవికి వన్నె తెచ్చిన మహనీయుడు దుద్దిళ్ల శ్రీపాదరావు

**(మొదటి పేజీ తరువాయి)**

శాసనసభ స్పీకర్ గా పనిచేసిన ఆయన ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో విశిష్ట పాత్ర పోషించారని తెలిపారు. ప్రభుత్వం అధికారికంగా ఆయన జయంతిని నిర్వహించడం గౌరవకరమైన విషయమని పేర్కొన్నారు. దుద్దిళ్ల శ్రీపాద రావు 02 మార్చి 1935న జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ధన్వాడ గ్రామంలో జన్మించారు. స్వగ్రామంలో ప్రాథమిక విద్యను పూర్తిచేసి, మంథనిలో ఉన్నత విద్యను అభ్యసించారు. అనంతరం హైదరాబాద్ లో ఇంటర్మీడియట్, బి.ఎస్సి., ఆర్ట్స్ , లా విద్యలను అభ్యసించారు. విద్యార్థి దశ నుంచే ప్రజా సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని నాయకత్వ లక్షణాలను ప్రదర్శించారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడైన ఆయన, ధన్వాడ గ్రామ సర్పంచ్‌గా పలు మార్లు సేవలందించారు. 1980లు మరియు 1990ల ప్రారంభంలో మంథని నియోజకవర్గం నుండి మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజల విశ్వాసాన్ని పొందారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరించి విశిష్ట సేవలందించారు. స్పీకర్ గా ఆయన నిష్పాక్షికత, క్రమశిక్షణ, ప్రజాస్వామ్య విలువల పట్ల అంకితభావంతో సభా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించారు. పార్టీలకు అతీతంగా గౌరవం పొందిన నాయకుడిగా గుర్తింపు పొందారు. సభ గౌరవాన్ని కాపాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషించారు. గ్రామాభివృద్ధి, బలహీన వర్గాల సంక్షేమం, ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన కృషి విశేషమైనదని సరళత, సమగ్రత, నిబద్ధత ఆయన వ్యక్తిత్వ లక్షణాలుగా నిలిచాయన్నారు. 1999 ఏప్రిల్ 13 న కరీంనగర్ జిల్లా అన్నారం గ్రామ సమీపంలో దుర్మరణం చెందారని, ఆయన సేవలు, ప్రజాస్వామ్య పరిరక్షణలో చూపిన అంకితభావం, ప్రజా సేవ పట్ల నిబద్ధత భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్, ఆర్డీఓ వీణ, డీవైఎస్ఓ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈఓ చందర్, జిల్లా అధికారులు, ౧+ూ, టీఎన్జీఓల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి అధికారులందరూ హాజరు కావాలి

**(మొదటి పేజీ తరువాయి)**

అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఇంచార్జి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దిలీప్ కుమార్ తో కలిసి కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించారు. 83 వినతులు అందగా, వాటి పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు అందించారు. అయితే ప్రజావాణి కార్యక్రమానికి పలు శాఖల అధికారులు గైర్హాజర్ అయ్యారు. దీనిని గమనించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి, ప్రజావాణి వినతుల స్వీకరణ పూర్తయిన అనంతరం అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. గైర్హాజర్ అయ్యే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజావాణి కార్యక్రమానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తెరిగి జిల్లా అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని అన్నారు. అర్జీలను త్వరితగతిన పరిష్కరించేందుకు అంకితభావంతో కృషి చేయాలని హితవు పలికారు. ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, బోధన్ ఏసీపీ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉల్లాసంగా, ఉత్సాహంగా హోలీ వేడుకలు...

**సూర్య బాన్సువాడరూరల్**



బాన్సువాడ నియోజకవర్గంలోని పలు మండలాల్లో సోమవారం హోలీ పండుగను ప్రజలు ఉల్లాసం గా,ఉత్సాహంగా జరుపుకున్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ ఒకరి పై ఒకరు రంగులు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ ఆనందంగా గడిపారు. గ్రామాలు,కాలనీలు రంగుల కాంతులతో కళకళలాడాయి. ప్రభాత వేళల నుంచే యువత గుంపులుగా చేరుకుని సాంప్రదాయ రంగులతో వేడుకలను ప్రారంభించారు. డప్పులమోతలు,పాటల సందడి మధ్య హోలీ సంబరాలు కొనసాగాయి. పిల్లలు ప్రత్యేకంగా రంగుల ఆటలోపాల్గొని ఆనందోత్సాహాలతో మునిగిపోయారు. మహిళలు కూడా ఇళ్ల ముందర రంగుల మగ్గులు వేసి పండు గకు ప్రత్యేక ఆకర్షణను జోడించారు. హోలీ వేడు కల్లో చిన్నారుల ఆనందం చెప్పలేనిది. ఒకరిపై ఒకరు రంగులు చిమ్ముకుంటూ, కేరింతల కొడుతూ హోలీ పండుగకు ఒక ప్రత్యేకతను తీసుకొచ్చా రు. కొన్ని గ్రామాల్లో సోమవారం హోలీ జరుపు కోగా, మరికొన్ని గ్రామాల్లో మంగళవారం వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఎటువంటి అవాంఛ నీయ ఘటనలు చోటుచేసు కోకుండా స్థానిక అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండి శాంతిభద్రతలను పర్యవేక్షించింది. మొత్తంగా బాన్సువాడ నియోజకవర్గంలో హోలీ పండుగ ఆనందం, ఐక్యత, స్నేహభావానికి ప్రతీకగా నిలిచింది.

# సమరసత కోసం జీవితాంతం కృషిచేసిన మహనీయుడు సంతు రవిదాస్

## - బిజెపి కేంద్రం హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**

సమరసత కోసం జీవితాంతం చేసిన మహనీయుడు సంతు రవిదాస్ అని బిజెపి హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. సోమవారం కామారెడ్డిలో సంతు గురు రవిదాస్ మహారాజ్ 650 వ జయంతి ఉత్సవాల క్యాలెండర్ లను, పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ సంతు రవిదాస్ ఆధ్యాత్మిక గురువుగా సమాజానికి మార్గదర్శకులని కొనియాడారు. సమానత్వం, సోదర భావం, మానవత్వం విలువలను ఆయన బోధించారని తెలిపారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు మాట్లాడుతూ సమరసత కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు సంత్ రవిదాస్ అని పేర్కొన్నారు. కులమత భేదాలకు అతీతంగా సమాజ నిర్మాణం చేయడమే ఆయన ఆశయమని అన్నారు.సామాజిక సమరసత అఖిల భారత కళా విభాగం కన్వీనర్ అప్పాల ప్రసాద్ మాట్లాడుతూ సంత్ రవిదాస్ బోధించిన సమానత్వం, మానవత్వం నేటి సమాజానికి అత్యంత అవసరమని తెలిపారు. ఆయన జీవితం



సామాజిక న్యాయం, సోదరభావం, సేవా భావానికి ప్రతీకగా నిలిచిందని చెప్పారు.సంత్ రవిదాస్ చర్మకార వృత్తిని నిబద్ధతతో ఆచరిస్తూనే పరమాత్మ నామస్మరణలో నిమగ్నమైన ఆస్తిక మహనీయుడు. శైవ-వైష్ణవ భేదాలు చూపకుండా అందరిలోనూ భగవంతుని దర్శించిన మహాత్ముడు. రెండు జతల పాదరక్షలు తయారు చేసి ఒక జతను తీర్థయాత్రలకు వెళ్లే సాధువులకు దానం చేసి, మరొక జతను జీవనోపాధికి వినియోగించే త్యాగమూర్తి అని ప్రసంగకర్తలు వివరించారు.స్వామి రామానంద ఆశీస్సులతో భక్తి ఉద్యమాన్ని ముందుకు నడిపిన సంత్ రవిదాస్, కబీర్ దాస్ వంటి మహనీయులతో సమకాలీనుడిగా ఉన్నారని తెలిపారు. అలాగే సిక్కు మత ప్రవర్తకుడు గురు నానక్ కు సమకాలికుడని చెబుతారు. సిక్కుల ఆరాధ్య గ్రంథం గురు గ్రంథ్ సాహిబ్ లో 40కి పైగా పద్యాలు సంత్ రవిదాస్ రచించినవే అని వివరించారు.కులం కన్నా గుణం మిన్న" అనే సందేశంతో వివక్షతలేని సమాజ నిర్మాణానికి ఆయన చేసిన కృషి నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. భార్యాభర్తలు, కుటుంబ సభ్యులు పరస్పరం ప్రేమాభిమానాలతో జీవించాలని ఆయన బోధనల సారాంశమని అన్నారు.ఫిబ్రవరి 2026 నుంచి జనవరి 2027 వరకు దేశ వ్యాప్తంగా సంవత్సరం పొడవునా సంత్ రవిదాస్ 650వ జయంతి ఉత్సవాలను కుటుంబాలు, విద్యార్థులు, ప్రజలతో నిర్వహించి సమాజంలో సమరసత నిర్మాణానికి కృషి చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు అమృత రాజేందర్, విభాగ్ సహ సంయోజక్ బాల్ రాజ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మన్నె కృష్ణ, మహిళా కన్వీనర్ సోలంకి రవళి, నగర సంయోజక్ దత్తు రావు, కృష్ణమూర్తి, నల్ల నాగభూషణం, మోచి కుటుంబ సభ్యులు జజారి బల్ రామ్, హరి బాబు, కదం బల్ రామ్, మధు, మణికర్ రాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా హోలీ వేడుకలు

**సూర్య రెంజల్**



మండలంలోని నీలా, రెంజల్, సాటాపూర్, బోర్గం, వీరన్న గుట్ట, దూపల్లి, కూనేపల్లి, కళ్యాపూర్, వీరన్న గుట్ట తండా, కిసాన్ తండా గ్రామాలలో హోలీ పండుగ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆదివారం గ్రామాలలో రాత్రి కామ దహన వేడుకలను ఘనంగా నిర్వహించారు. హోలీ "రంగుల పండుగ"గా ప్రసిద్ధి చెందిన ఒక పవిత్రమైన భారతీయ పండుగ. ఇది చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా హోలీ కామ దహనాన్ని జరుపుకోవడం వసంత కాల రాకను స్వాగతించడం మరియు ప్రజల మధ్య ఐక్యత,స్నేహం,సమానత్వాన్ని పెంపొందించడంలో గొప్ప ప్రాముఖ్యతను కలిగి ఉంది. ఈ వేడుకలలో గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, ప్రజాప్రతినిధులు, గ్రామ అభివృద్ధి కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, యువతీ యువకులు, చిన్నారులు.

# ఆటో డ్రైవర్లు నేత్ర వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - అడిషనల్ ఎస్పీ

**సూర్య- బిక్కనూర్**



ఆటో డ్రైవర్లు నేత్ర వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు ఏర్పాటుచేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు నిత్యం రహదారులపై ప్రయాణం చేస్తుంటారని, కంటి వ్యాధులు ఉంటే రోడ్డు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంటుందని, ప్రతి ఆరు నెలలకు ఒకసారి నేత్ర వైద్యుని సంప్రదించాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది అవసరమున్న వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ సంపత్ కుమార్, ఎస్సై ఆంజనేయులు, వైద్య సిబ్బంది, మండలంలోని అన్ని గ్రామాల ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# మైనార్టీ పాఠశాల విద్యార్థినిలకు వైద్య పరీక్షలు

**సూర్య రెంజల్**



మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థు లకు వైద్య పరీక్షల నిర్వహించినట్లు వైద్యాధికారులు సహిస్తా ఫిర్దోస్,శిల్ప రెడ్డి నువ్వు తెలిపారు. సోమవారం మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను విద్యార్థులకు రెంజల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య పరీక్షలను నిర్వహించారు.పాఠశాలలో 8, 9, 10వ తరగతి విద్యా ర్థులకు ఆరోగ్య సేవలు, రక్త పరీక్షలు, కంటి చూపు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందించారు. 14సంవత్సరాలు నిండిన బాలికలకు త్వరలో హెచ్ వీపీ వ్యాక్సిన్ అందజేస్తామన్నారు, ఈ సంద ర్భంగా సర్వేకల్ క్యాన్సర్ గురించి బాలికలకు అవగాహన కల్పించారు, అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత, దోమల నియం త్రణ కోసం తగు జాగ్రత్తలు హ్యాండ్ వాష్ తదితర అంశాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య సహాయకులు మల్లయ్య, ఆరోగ్య విస్తరణ అధికారి కరిపే రవీందర్, ఆరోగ్య కార్యకర్తలు సరస్వతి, జమున,రామకృష్ణ, ఆశా కార్యకర్తలు, ఆర్ బి ఎస్ కె సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి కి 113 దరఖాస్తులు తక్షణమే పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ఆశీష్ సంఘ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ విక్టర్, అర్ డి ఓ వీణ, జడ్పీ సీఈఓ చందర్ లతో కలిసి అర్జీలను అర్జీదారుల నుండి స్వీకరించారు. ఈ సందర్భంగా 113 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఆయా శాఖలకు సంబంధించిన భూ సమస్యలు, పెన్షన్ , ఇందిరమ్మ ఇళ్లు, తదితర వాటి పై అర్జీలు స్వీకరించడం జరిగిందని అన్నారు.సంబంధిత అధికారులు అర్జీదారుని సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని, తహసీల్దార్లు, సంబంధిత జిల్లా అధికారులు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం మోతే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు సాక్షి దినపత్రిక యాజమాన్యం ఆధ్వర్యంలో గణితము ఫిజికల్ సైన్స్ స్టడీ మెటీరియల్ బుక్స్ ను విద్యార్థులకు అందజేశారు. రాష్ట్రంలోని పదవ తరగతి రాస్తున్న విద్యార్థులు కొరకు సబ్జెక్ట్ ఎక్స్పర్ట్స్ చే ముఖ్యమైన అన్ని అంశాలతో స్టడీ మెటీరియల్ తయారు చేయించి విద్యార్థులకు అందజేస్తున్నామని సాక్షి ప్రతినిధి ప్రవీణ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మంచే గణేష్, పి ఆర్ టి యు ప్రధాన కార్యదర్శి సివి నర్సింహారావు, ఉపాధ్యాయులు మహేందర్ వెంకట నర్సయ్య శ్రావనా శ్రీ, కవిత, నవనీత మొదలైన వారు పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయం,ధర్మశాల ట్రస్టీ ఛైర్మన్‌గా నార్ల సురేష్

**సూర్య బాన్సువాడరూరల్**



బాన్సువాడ పట్టణంలోని హనుమాన్ ఆలయం, ధర్మశాల నూతన ట్రస్టీ బోర్డును దేవదాయ శాఖ కమిషనర్ సోమవారం నియమించారు. ట్రస్టీ చైర్మన్గా నార్ల సురేష్‌ను ఎంపిక చేశారు.ట్రస్టీలుగా నార్ల సురేష్‌తో పాటు విద్యాసాగర్ షిండే, నార్ల ఉదయ్, కోకేర శారద, దాసరి శ్రీనివాస్‌లను నియమించారు. నియమితులైన ట్రస్టీలు పదవీ ప్రమాణం, గోప్యతా ప్రమాణం చేసిన తేదీ నుంచి రెండేళ్లపాటు పదవిలో కొనసాగనున్నారు. ఈ సందర్భంగా ట్రస్టీ చైర్మన్ నార్ల సురేష్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన దిశగా కృషి చేస్తామని పేర్కొన్నారు.

# ధూపల్లి లో మల్ల యోధులకు కుస్తీ పోటీ

**సూర్య రెంజల్**



హోలీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని ధూపల్లి గ్రామంలో మల్ల యోధులకు కుస్తీ పోటీలను గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం కామ దహనంతో ప్రారంభమై హోలీ సంబరాలతో వేడుకలను అంబరాన్ని అంటే విధంగా ఘనంగా నిర్వహించుకున్నారు. గ్రామ ఆచారాల సంప్రదాయాల మేరకు ప్రతి సంవత్సరం మల్ల యోధులకు కుస్తీ పోటీలను నిర్వహించడం జరుగుతుందని, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సిహెచ్ బాబన్న తెలిపారు. పోటీలలో పాల్గొన్న విజేతలుగా గెల్పొందినటువంటి మల్ల యోధులకు నగదు బహుమతి అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ విడిసి అధ్యక్షులు లింగన్న యాదవ్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు అజయ్, లక్ష్మణ్, గ్రామ పెద్దలు, వివిధ సంఘాల సభ్యులు, గ్రామస్తులు, యువకులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# డ్యామేజ్ విద్యుత్ స్తంభాల మార్పు

## - భద్రతకు ప్రాధాన్యం

**సూర్య రాజంపేట**

రాజంపేట మండలంలోని శివాయిపల్లి గ్రామంలో సోమవారం గ్రామ సర్పంచ్ సంధ్య ఆధ్వర్యంలో విద్యుత్ సదుపాయాల మెరుగుదల కార్యక్రమం చేపట్టారు. గ్రామంలో డ్యామేజ్ అయిన విద్యుత్ స్తంభాలు, రోడ్డులో లెవెల్ తగ్గి ప్రమాదకరంగా మారిన పోల్స్ స్థానంలో కొత్త స్తంభాలను ఏర్పాటు చేశారు. ప్రజల భద్రత దృష్ట్యా ఈ చర్యలు తీసుకున్నట్లు సర్పంచ్ తెలిపారు. వర్షాకాలంలో ప్రమాదాలు నివారించేందుకు ముందస్తు జాగ్రత్తగా పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. గ్రామస్తులు ఈ చర్యపై సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి

**సూర్య బాల్కొండ /ముప్కాల్**



ముప్కాల్ మండలం వెంచిర్యల్ గ్రామంలో అర్హులైన లబ్ధిదారులు గైని ప్రతిభ కి సోమవారం కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ముంతాజోద్దీన్, స్థానిక సర్పంచ్ నిమ్మల రాజమణి శ్రీనివాస్, ఉప సర్పంచ్ గున్నాల అన్నపూర్ణ దేవి మధు, పంచాయతీ కార్యదర్శి హన్మండ్లు, జిపిఒ,వార్డుసభ్యులు మట్ట కల్పన, సామ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# కేబుల్ వైర్ చోరీకి యత్నం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం ఆదివారం రాత్రి పడగల్ ఎక్స్ రోడ్డు హనుమాన్ నగర్ లో పంట పొలాలలో మోటార్ కేబుల్ ను ఇద్దరు దొంగిలించే ప్రయత్నం చేయగా గ్రామస్తులు వారిని పట్టుకున్నారు. ఇందులో ఒకరి పరారు కాగా మరొకరిని పట్టుకొని పోలీసులకు అప్పగించినట్లు స్థానికులు తెలిపారు. గత కొంతకాలం నుండి కేబుల్ వైర్లు దొంగిలించడంతో రైతులు ఆర్థికంగా నష్టపోయామని తెలిపారు.

# రబీ వరి సేకరణకు కార్యచరణ ప్రణాళికలు రూపొందించాలి

**- జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

2025-26 రబీ వరి సేకరణ కు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. 2025-26 రబీ సీజన్ కు సంబంధించిన వరి సేకరణ కార్యాచరణ ప్రణాళిక పై జిల్లా కలెక్టర్ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత జిల్లా అధికారులు, రైస్ మిల్లుల యజమానులతో జిల్లా స్థాయిలో సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, పారదర్శకంగా , సమయపాలనతో కొనుగోలు ప్రక్రియ చేపట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.
సాగు విస్తీర్ణం ఓ ఉత్పత్తి అంచనా, జిల్లాలో ఈ రబీ సీజన్‌లో గణనీయమైన విస్తీర్ణంలో వరి సాగు చేయబడినట్లు వ్యవసాయ శాఖ ప్రాథమిక



అంచనా వేసిందని, హెక్టారుకు సగటు దిగుబడి ఆధారంగా మొత్తం ఉత్పత్తి అంచనా ప్రకారం, మార్కెట్ రాకపోకలు స్థానిక వినియోగం , విత్తన అవసరాలను మినహాయించి, మిగిలిన వరి మార్కెట్‌కు రానుందని. వరి మార్కెట్‌లోకి మార్చి చివరి వారంలో వస్తుందని ఏప్రిల్ మొదటి వారం లో ప్రారంభించాలని పేర్కొన్నారు.
కొనుగోళ్ల వివరాలు, అవసరమైన గన్నీ సంచులు, తేమ కొలిచే యంత్రాలు, హామీ ధర చెల్లింపుల కోసం సాంకేతిక సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.
ప్రతి కొనుగోలు కేంద్రంలో తాగునీరు, నీడ, పారిశుధ్య సదుపాయాలు కల్పించాలని, కేంద్రాలలో వైద్య సిబ్బందిని నియమించి ఒ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. తేమ శాతం నిబంధనల ప్రకారం మాత్రమే కొనుగోలు చేపట్టాలని రైతులకు చెల్లింపులు నిర్దిష్ట కాలపరిమితి లో వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేయాలని, రవాణా, నిల్వ సదుపాయాలు ముందస్తుగా సిద్ధం చేయాలన్నారు. ఈ సమీక్ష లో అదనపు కలెక్టర్ విక్టర్, సివిల్ సప్లై అధికారి, వెంకటేశ్వర్లు, డి ఎం శ్రీకాంత్, వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి, రైస్ మిల్లర్ల యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డి పేటలో వార్డు సభ్యులకు రెండో విడత శిక్షణ

**సూర్య, నాగిరెడ్డి పేట్**



ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన స్థానిక సంస్థ ఎన్నికల్లో భాగంగా గెలుపొంది బాధ్యతలు చేపట్టిన వార్డు సభ్యులకు రెండు విడత శిక్షణ తరగతులు సోమవారం ప్రారంభమైయ్యాయి. మండలంలోని 14 గ్రామాల్లోని వార్డు సభ్యులకు మండల కేంద్రంలోని గోపాల్ పేట్ రైతు వేదికలో తెలంగాణ పంచాయతీ రాజ్ యాక్ట్ ప్రకారం శిక్షణ తరగతులు ఇంచార్జ్ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. ఈ శిక్షణ తరగతులు ఈ నెల 7వరకు కొనసాగనున్నట్లు ఆయన తెలిపారు. శిక్షణ తరగతులతో వార్డు సభ్యులకు ప్రజాస్వామ్యం అంటే ఏమిటి అందులో తమ పాత్ర,ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేయాల్సిన విధులు, బాధ్యతలు తెలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో ప్రభాకర్ చారి, శిక్షణ నిర్వాహకులు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సిఎం కప్ పోటీలకు సిద్ధం కావాలి

**- జిల్లా కలెక్టర్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ స్పోర్ట్స్ అథారిటీ అఫ్ తెలంగాణ స్టేట్ , హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు , జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అనుమతితో రాష్ట్ర స్థాయి ముఖ్యమంత్రి కప్-2025 (2వ ఎడిషన్) క్రీడలు 2026 మార్చి 4 నుండి 6 వరకు హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియం లో ఘనంగా నిర్వహించబడనున్నాయి. ఈ సందర్భంగా పారా గేమ్స్ కింద క్రింది క్రీడా విభాగాల్లో పోటీలు నిర్వహించబడతాయి:

అథ్లెటిక్స్
సిట్టింగ్ వాలీబాల్
బ్యాడ్మింటన్
వీల్‌చైర్ బాస్కెట్‌బాల్
వీల్‌చైర్ క్రికెట్
స్టాండింగ్ క్రికెట్ ఓ సైక్లింగ్

పారా గేమ్స్‌కు సంబంధించి కామారెడ్డి జిల్లాకు చెందిన క్రీడాకారులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారు నేరుగా గచ్చిబౌలిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని విజయాలు సాధించవచ్చని తెలియజేయడమైనది.
నిర్వహణ బాధ్యతలు వహించే అధికారులు / కోచ్‌లు:
కె. రాజ్‌వీర్, అడ్మినిస్ట్రేటర్, కెవిబిఆర్ ఇండోర్ స్టేడియం, యూసుఫ్‌గూడ -- 9948587555
ఎం. లోకేష్ రాజ్, బాక్సింగ్ కోచ్ -- 8106520279
కె. ప్రశాంత్, బాస్కెట్‌బాల్ కోచ్ -- 9949271564
కె. రామకృష్ణ, కనోయింగ్ ఓ కయాకింగ్ కోచ్ -- 8297611617
పారా క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్ర స్థాయిలో తమ ప్రతిభను చాటాలని జిల్లా యువజన మరియు క్రీడాశాఖ సూచించింది.
ఏదైనా సమాచారం కొరకు
రంగా వెంకటేశ్వర్ గౌడ్
జిల్లా యువజన మరియు క్రీడాశాఖ అధికారిని సంప్రదించాలని కామారెడ్డి జిల్లా సూచించారు.

## ప్రజా సమస్యలపై గ్రామసభ

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో ప్రజా సమస్యలపై గ్రామసభ నిర్వహించినట్లు ఈవో శ్రావణ్ కుమార్ తెలిపారు. సోమవారం గ్రామసభను గ్రామస్థుల ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ కొడ రవీందర్ అధ్యక్షతన గ్రామ సభ ఏర్పాటుచేసి పలు అభివృద్ధి పనులపై తీర్మానం చేశామన్నారు. ఎండాకాలంలో మంచినీటి సరఫరా ఎలాంటి అంతరాయం లేకుండ సరఫర చేయాలని, గ్రంథాలయ సమయపాలన మార్పులు పాత సమయపాలన ఉదయం 7 గంటల నుంచి 11 గంటల దాకా సాయంత్రం 4 గంటల నుంచి 7 గంటల వరకు ఉంచాలని, గ్రామంలో అవసరమైన చోట విద్యుత్ స్తంభాలు అమర్చవలసిందిగా ,గ్రామంలో అవసరం ఉన్న చోట నూతన మురికి కాలవలు నిర్మాణం చేపట్టావలసిందిగా,గృహాలపై వేలాడుతున్న విద్యుత్ వైర్లలను తొలగించవలసినదిగా తీర్మామానించారు. గ్రామ స్థాయి ఉద్యోగులు అందుబాటులో ఉండాలని సూచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ప్రసాద్ గౌడ్,గ్రామ పాల అధికారి మాణిక్యం,గ్రామ పెద్దలు బుర్ర నారగౌడ్, ఉదేశ్,గోపిగౌడ్,బొల్లారం క్రాంతి,గ్రామ పంచాయతి పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు,ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశావ ర్కర్లు,మహిళ సంఘాలు,తదితరులు పాల్గొన్నారు.

## ఇరువర్గాల ఘర్షణ స్వల్ప ఉద్రిక్తత

**సూర్య,బీర్కూర్**



బీర్కూరు మండల కేంద్రంలో ఇరువర్గాల రాజకీయ పార్టీల ఘర్షణతో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే బీర్కూరు మంజీరా సరిహద్దు ప్రాంతంలో చెక్ డ్యామ్ నిర్మాణానికి గతంలో కాంక్రీట్ మిల్లింగ్ ఏర్పాటు చేశారు. ఈ మిల్లింగు యంత్రం నుండి ఇసుక, కంకర వేరే గ్రామాల కాంట్రాక్ట్ పనులకు తరలిస్తున్నారని బీర్కూర్ గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ అడ్డుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక అనుమతిని మంజూరు చేయమంటే నిర్మాణాలకు ఇసుకను మంజూరు చేయడం లేదని, వేరే గ్రామాల పనులకు బీర్కూర్ మంజీర నది గుండా ఇసుకను తరలిస్తున్నారని, అధికారులు నాయకులతో కుమ్మక్కై వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అనంతరం మిల్లింగ్ వాహనాన్ని అడ్డుకోవడంతో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. మిల్లింగ్ వాహన డ్రైవర్ సంబంధిత కాంట్రాక్టర్ కు చరవాణి ద్వారా సమాచారం అందించడంతో అధికారులు చేరుకొని మీల్లింగ్ యంత్రాన్ని ప్రభుత్వ పనులకు తీసుకెళ్తున్నారని సముదాయించారు. ఈ విషయం తెలుసుకొని కాంగ్రెస్ నాయకులు స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని సర్పంచ్ ధర్మతేజ దూషించాడని ఇరువర్గాలు తోపులాట చేసుకోవడంతో స్థానిక పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరు వర్గాలను సముదాయించారు. రాబోయే రోజులలో బీర్కూర్ మంజీరా నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తే ఊరుకునే ప్రసక్తి లేదని సర్పంచ్ ధర్మతేజ అధికారులకు హెచ్చరించారు.

## ఘనంగా హోలీ సంబరాలు

**సూర్య మాక్లూర్**



మాక్లూర్ మండల వ్యాప్తంగా హోలీ సంబరాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో యువతీయువకులు,చిన్న,పెద్దలు హోలీ సంబరాలతో రంగులతో ముంచెత్తారు. చిన్న పెద్ద తారతమ్యం లేకుండా సంతోషకరమైన వాతావరణంలో రంగులు ఒకరిపై ఒకరు చల్లుకున్నారు. స్నేహితులు, శ్రేయాభిలాషులు అందరూ బృందంగా తిరుగుతూ హోలీ రంగుల్లో తడిసి ముద్దయ్యారు. ఈ కార్యక్రమంలో ముల్లంగి సర్పంచ్ ధర్మపతి,మాజీ సర్పంచ్ శ్యామ్ రావు,పోతన్న,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ సంబరాలు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం లోని ఆదివారం కామ దహనం జరిగిన గ్రామాలలో సోమవారం హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఒకరినొకరు రంగులు చల్లుకుంటూ ఆత్మీయతను చాటుకున్నారు. చిన్న పిల్లలు పెద్దలు తారతమ్యం లేకుండా పండుగను ఘనంగా నిర్వహిం చుకున్నారు. పండుగ సందర్భంగా ఇండ్లలో పిండి వంటకాలు చేసుకొని భగవంతునికి నైవేద్యాలు సమర్పించారు. అంక్సాపూర్ లోని పాషపు సంఘము ఆధ్వర్యంలో హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు.

## జలింగేశ్వర స్వామి గుడి దగ్గర నూతన బోరు ను ప్రారంభించిన సర్పంచ్

**సూర్య/ కామారెడ్డి/జుక్కల్**



జలింగేశ్వర స్వామి గుడి దగ్గర నూతనంగా వేసిన బోరు బావి గ్రామ సర్పంచ్ సావిత్రి సాయ గౌడ్ ప్రారంభోత్సవం సోమవారం రోజున జుక్కల్ గ్రామంలో లిజలింగేశ్వర స్వామి గుడి దగ్గర నూతనంగా వేసిన బోరు ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జుక్కల్ గ్రామ సర్పంచ్ సావిత్రి - సాయ గౌడ్ , మాజీ సర్పంచ్ రాములు సేట్, ఉప సర్పంచ్ షేక్ ఫిర్దోస్, (వార్డు మెంబర్లు)మోతే తుకారం పటేల్, షబానా షకీల్ గారు, చంద్రకళ, సజ్జన్ వార్ సాయినాథ్ , గ్రామ యువకులు బొంపల్లి వార్ విజయ్ కుమార్ , అశోక్ అన్న, కాంచన్, మాధవరావు , నిఖిల్ మరియు గ్రామ పెద్దలు మారుతి గౌడ్, కందారే సురేష్ & గ్రామపంచాయతీ సిబ్బంది అశోక్ ఖాన్ , వీరేశం తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రజాస్వామ్య విలువలకు నిలువుటద్దం దుద్దిళ్ళ శ్రీపాదరావు

**- జిల్లా అదనపు ఎస్పీ కె. నరసింహ రెడ్డి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



శాసనసభ గౌరవాన్ని కాపాడిన మహోన్నత నాయకుడు. నిష్పాక్షికతకు నిదర్శనం శ్రీపాదరావు సేవలు చిరస్మరణీయంఅని ఎ.ఎస్.పి నర్సింహారెడ్డి అన్నారు. కామారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు. ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రజల సేవలో అంకితభావంతో పనిచేసి, ప్రజాస్వామ్య విలువలను కాపాడిన మహోన్నత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు ప్రతి ప్రజాప్రతినిధికి ప్రేరణనిచ్చే దీపస్తంభం అని కామారెడ్డి జిల్లా అదనపు ఎస్పీ కె. నరసింహ రెడ్డి కొనియాడారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు, సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ :"శ్రీపాదరావు శాసనసభ్యుడిగా, సభాపతిగా ప్రజాస్వామ్య విలువలను కాపాడటంలో కీలక పాత్ర పోషించారు. సభను అత్యంత నిష్పక్షపాతంగా, గౌరవప్రదంగా నడిపి అటు అధికార పక్షానికి, ఇటు విపక్షానికి సమాన న్యాయం చేసిన గొప్ప నాయకుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారు. శాసనసభ గౌరవం మరియు నియమావళి పటిష్టతకు ఆయన చేసిన సేవలు నేటి తరానికి ఆదర్శప్రాయం."ఈ నివాళి కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ మధుసూదన్, రిజర్వ్ ఇన్ స్పెక్టర్ బి. నవీన్, మరియు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొని శ్రీపాదరావు సేవలను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు.

## గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా సర్పంచ్

**సూర్య,లింగంపేట్**




లింగంపేట్ మండలంలోని శెట్పల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని గ్రామ సర్పంచ్ అట్టెం శ్రీనివాస్ యాదవ్ అన్నారు.అయన సోమవారం గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో పాల్గొన్నారు.గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ గ్రామ సర్పంచ్ అట్టెం శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించినట్లు పంచాయతి కార్యదర్శి రవికుమార్ తెలిపారు.గ్రామంలో నీటి సమస్యలు లేకుండా చర్యలు చేపడుతు పలు అభివృద్ధి పనులపై తీర్మానం చేశామన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల సలహాలతో అధికారుల సూచనల మేరకు గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మన్నే బాలయ్య,వార్డు సభ్యులు లింగా గౌడ్, అంజాగౌడ్,అశోక్,రుక్మవ్వ,రాజమణి,దుర్గవ్వ,ఏఈఓ రవికుమార్,విద్యుత్ లైన్మెన్,అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు,మహిళ సంఘాలు, పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన డెక్ మెంబర్ యాక్కుద్దీన్

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఆదర్శ పాఠశాల లో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రం ను సోమవారం డెక్ మెంబర్ యాక్కుద్దీన్ తనిఖీ చేశారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గాంధీతో మాట్లాడారు ఇంటర్ పరీక్ష కేంద్రంలో ఎలాంటి మాస్ కాఫీ యింగ్ కు పాల్పడకుండా చూడాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు, ఇంటర్ మొదటి సంవత్సర మాథ్స్, బోటనీ, పొలిటికల్ సైన్స్ పరీక్షకు 256మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 248 మంది పరీక్షకు హాజరయ్యారు 12 మంది పరీక్షకు హాజరు కాలేదని ప్రిన్సిపల్ గాంధీ చీఫ్ సూపరెంటెంట్ రాజశేఖర్ డిపార్ట్మెంటల్ ఆఫీసర్ పద్మ లు తెలిపారు

## సర్పంచ్ కు అంగన్వాడీ టీచర్ల సన్మానం

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామంలో గ్రామ సర్పంచ్ దివిటి రమేష్,పంచాయతీ కార్యదర్శి అశ్వక్ లకు గ్రామ అంగన్వాడీ టీచర్లు శాలువ కప్పి ఘనంగా సత్కరించారు.సోమవారం గ్రామంలోని అంగన్వాడీ 1,2 కేంద్రాల టీచర్లు ఏర్పాటుచేసిన అక్షరాభ్యాసం కార్యక్రమానికి సర్పంచ్,కార్యదర్శి హాజరై విద్యార్థులకు అక్షరభ్యాసం చేయించి పిల్లల ఎత్తు,బరువు తీశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, గర్భవతులు,బాలింతలు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పౌర హక్కులపై అవగాహన పెంచుకోవాలి

### - ఎస్సై భార్గవ్ గౌడ్

**సూర్య, నాగిరెడ్డిపేట్**

చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని చిన్న ఆత్మకూర్ గ్రామంలో పౌరహక్కుల దినోత్స వాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సై భార్గవ్ గౌడ్ ,హాజరై పౌరహక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. పౌర హక్కులకు భంగం కలిగిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.కుల, మత, వర్ణ భేదం, వివక్ష, అంటరానితనం రూపుమాపాలన్నారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతీ ఒక్కరి సహకారం అవసరమన్నారు. అనంతరం మాజీ జెడ్పీటీసి ఉమ్మన్న గారి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ..సమాజంలో ప్రతి ఒక్కరూ అన్నదమ్ముల్లాగా కలిసి ఉండాలన్నారు. పౌరులకు ఉన్న హక్కులు, చట్టాల గురించి తెలు సుకోవాలన్నారు.భారత రాజ్యాంగం పౌరులందరికీ సమాన హక్కులు కల్పించిందన్నారు. ప్రజలు పౌర హక్కులపై అవగాహన కలిగి ఉన్నప్పుడే సమాజంలో మార్పు వస్తుందన్నారు. కుల వివక్ష లేకుండా గ్రామంలో సోదరభావంతో కలిసిమెలిసి ఉండాలని తెలిపారు.

## గల్ఫ్ దేశాలలో ఉద్రిక్త పరిస్థితుల లో చిక్కుకున్న వారి సహాయార్థం కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### - పోలీస్ కమిషనర్ వెల్లడి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**




నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా గల్ఫ్ దేశాలలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో నిజామాబాదులో 24 గంటల పాటు పనిచేసే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. తెలంగాణ ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం న్యూఢిల్లీలో ఒక కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగింది. అక్కడ ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ వారి తో సమన్వయం చేసుకుంటూ నిజామాబాద్ జిల్లాలో కూడా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుతం ఆ ప్రాంతాల్లో నిజామాబాదు పౌరులు ఉన్న వారి కుటుంబ సభ్యుల సమాచారం కోసం నిజామాబాద్ కంట్రోల్ రూమ్‌ను సంప్రదించవచ్చు. 24/7 కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్ నిజామాబాద్ పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712659700 పోలీస్ కంట్రోల్ రూమ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ : 8712659821 కు సంప్రదించగలరని నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య తెలియజేయడం జరిగింది.

## మున్సిపల్,చైర్మెన్,వైస్ చైర్మన్ కౌన్సిల్ సభ్యులకు సన్మానం

### -ఎన్జీవో, అధికారుల సంఘం

**సూర్య ఎల్లారెడ్డి,**




ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ మరియు వైస్ చైర్మన్ శ్రీమతి మత్తమాల భాగ్యవతి తో పాటు వార్డు కౌన్సిలర్లకు (టీఎన్జీఓస్) ఎల్లారెడ్డి యూనిట్ ఆధ్వర్యంలో అధ్యక్షులు మైపాల్,ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి టీఎన్జీఓస్ ఎల్లారెడ్డి యూనిట్ అధ్యక్షులు శ్రీ లచ్చిగారి మహిపాల్ అధ్యక్షత వహించగా, కార్యదర్శి.,శరత్ కుమార్ సమన్వయం చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు లచ్చిగారి మహిపాల్ మాట్లాడుతూ, మున్సిపల్ చైర్మన్ శ్రీకాంత్ మరియు వైస్ చైర్మన్ శ్రీమతి మత్తమాల భాగ్యవతి నాయకత్వంలో ఎల్లారెడ్డి పట్టణం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్యం, మౌలిక వసతుల విస్తరణ మరియు ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో ఉద్యోగుల తరఫున సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనిట్ కోశాధికారి శ్రీ యు. రవీందర్, ఉపాధ్యక్షుడు,రాజా గౌడ్, ఉపాధ్యక్షుడు శ్రీ జె. శ్రీకాంత్, మహిళా ఉపాధ్యక్షురాలు శ్రీమతి జె. వసంత లక్ష్మి, మహిళా సంయుక్త కార్యదర్శి శ్రీమతి డి. స్వాతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ మరియు మున్సిపల్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.మున్సిపల్ కమిషనర్ మహేష్ కి సన్మానం ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్ ను సన్మానించిన, ఎన్ జి ఓ ఎస్ అధికారులు. తర్వాత ఘనంగా సన్మానించి సత్కరించారు.

## హోలీ సందర్భంగా కుస్తీ పోటీలు

**సూర్య రెంజల్**

మండల కేంద్రంలో హోలీ పర్వదినాన్ని పురస్కరిం చుకొని కుస్తీ పోటీలను ఘనంగా నిర్వహించారు. సోమవారం హోలీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించి మల్లయోధులకు కుస్తీ పోటీలను నిర్వహించారు. సాంప్రదాయ ఆచారాల మేరకు ఆదివారం రాత్రి కామ దహనం నిర్వహించి, మరుసటి రోజు హోలీ వేడుకలను ఘనంగా జరుపుకుంటారు. మల్ల యోధులకు మండల కేంద్రంలోని సర్పంచ్ లలిత హన్మశీడ్లు ఆధ్వర్యంలో కుస్తీ పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులను అందజేశారు. ఈ హోలీ వేడుకలలో గ్రామ పెద్దలు యువకులు యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డిపేటలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

**సూర్య నాగిరెడ్డిపేట్**

మండలంలోని నాగిరెడ్డిపేట్ గ్రామాని కి చెందిన జగ్గీ సౌమ్యకు ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా 1లక్ష 50 వేల రూపాయల చెక్కు మంజూరు కావడంతో సోమవారం గ్రామ సర్పంచ్ మన్నే వెంకట్, ఉప సర్పంచ్ బాలాజీ,తో కలిసి లబ్ధిదారులకి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మన్నే వెంకట్ మాట్లాడుతూ...ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు ఆర్థిక సహాయం అందిస్తుందని పేర్కొన్నారు.ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషితో అనేక మంది పేద కుటుంబాలు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రయోజనం పొందు తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు ,సాయ గౌడ్, హనుమాన్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధరామేశ్వర ఆలయ అభివృద్ధికి భక్తుల విరాళం

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్ర శివారులో ఉన్న దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ సిద్ధిరామేశ్వర ఆలయ అభివృద్ధికి మెదక్ జిల్లా రామాయంపేట మండలం పర్వతాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మారెడ్డి దంపతులు నిత్యాన్నదాన పథకానికి విరాళంగా 5 వేల రూపాయలను సోమవారం ఆలయ అనువంశ అర్చకులు కొడకండ్ల రామగిరి శర్మకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి తమ వంతుగా ఆర్థిక సహాయం అందజేసిన లక్ష్మారెడ్డి దంపతులకు స్వామివారి తీర్థ ప్రసాదాలతో పాటు ప్రతిమను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఉన్నారు.

## అప్పుడే పుట్టిన పాపకు సుకన్య సమృద్ధి యోజన అకౌంట్

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండలంలోని ఐలాపూర్ గ్రామంలో ఆదివారం డాక్టర్ పైడి ఎల్లారెడ్డి జన్మదినం పురస్కరించుకొని మార్పు కోసం ఒక అడుగు అనే సంస్థ ఆధ్వర్యంలో ఆడ పిల్లలకు సుకన్య సమృద్ధి యోజన అకౌంట్ ఓపెనింగ్ చేయడం జరిగిందని మార్పు కోసం ఒక అడుగు సంస్థ ప్రతినిధులు తోట సాయిలు,మన్నే కృష్ణ లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్పు కోసం ఒక అడుగు అనే సంస్థ ఆధ్వర్యంలో 2026 జనవరి నుండి ఇప్పటి వరకు గ్రామంలోని అప్పుడే పుట్టిన పాప నుండి 10 సంవత్సరాలు లోపు ఉన్న టువంటి ఆడ పిల్లలకు ఈ సుకన్య సమృద్ధి యోజన అకౌంట్ చేయించి ఆ ఖాతాలో మొదటి ప్రీమియం 1000/- రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు.ఇందులో నెలకు 250 నుండి సంవత్సరానికి లక్ష యాభైవేల రూపాలు దాట కుండా జమ చేయవచ్చన్నారు. ఆడ పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే ఇటువంటి పథకాలలో చేరి వారి ఆర్థిక స్థితిగతులు మెరుగుపరుచుకోవాలని సూచించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ముకుంద రెడ్డి, మామిడి సాయిలు,శ్రీనివాస్ రెడ్డి,పెద్దోళ్ల రాజేష్,సుభాష్,సంపత్ గౌడ్,భాస్కర్ చారి,కృష్ణ చారి,మొకిరే బాబు,సాయిలు,నవీన్ ప్రసాద్ గౌడ్, సత్యనారాయణ రెడ్డిలు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు వేసే చెత్తకు చెక్ పెట్టిన మెండోరా సర్పంచ్

### -బుట్టడి ప్రమోద్ కుమార్

**సూర్య బాల్కొండ /మెండోరా**

మెండోరా మండల కేంద్రంలో ప్రధాన విధుల్లో ప్రజలు చెత్త ట్రాక్టర్ వచ్చే వరకు వేచి చూడకుండా వెంటనే ఎక్కడపడితే అక్కడ చెత్తను వేస్తున్నారు.దీంతో దోమలు.దుర్వాసన రావడంతో వెంటనే ఎక్కడయితే చెత్తను వేస్తున్నారో అక్కడ దేవుళ్ళ ఫోటోలు పెయింటిగు వేయిస్తే ప్రజల్లో మార్పు వస్తుందని పెయింటింగ్ వేయించడం జరిగింది.ప్రజలు వేసే చెత్తకు చెక్ పెట్టడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో వ్యక్తికి జైలు శిక్ష

**సూర్య- బిక్కనూర్**

మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో వ్యక్తికి జైలు శిక్ష విధించినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. సోమవారం ఎస్సై మాట్లాడుతూ పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన మహమ్మద్ రహీముద్దీన్ అనే యువకుడు మద్యం సేవించి పోలీసులకు పట్టుబడగా, జిల్లా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా మెజిస్ట్రేట్ చంద్రశేఖర్ అతడికి ఒక రోజు జైలు శిక్షతోపాటు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ తీర్పించినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదని ఎస్ఐ హెచ్చరించారు.

## మండలంలో ఘనంగా హోలీ వేడుకలు

**సూర్య రెంజల్**

మండలంలోని నీలా, రెంజల్, సాటా పూర్, బోర్గం, వీరన్న గుట్ట, దూపల్లి, కూనేపల్లి, కళ్యపూర్, వీరన్న గుట్ట తండా, కిసాన్ తండా గ్రామాలలో హోలీ పండుగ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.